# 6వ రోజు సూపరిపాలనలో తొలిఅడుగు

## -పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్

**గూడూరు,పెన్ పవర్,జూలై 8**

గూడూరు మండలంలోని రామలింగపురం గ్రామంలో సూపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం 6వ రోజు సందర్భంగా డోర్ టూ డోర్ ప్రచారం నిర్వహించబడింది. ఇందులో ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ పాల్గొని, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంజిఎన్ఆర్ ఈజిఎస్ నిధులతో రూ.6 లక్షలతో నిర్మించిన సిసి రోడ్‌ను, రూ.9 లక్షలతో నిర్మించిన స్కూల్ ప్రహరీ గోడను ప్రారంభించారు. గతంలో పంచాయతీలో జరిగిన అభివృద్ధి చంద్రబాబు హయాంలో మాత్రమే జరిగిందని, ఎన్టీఆర్ భరోసా, ఉచిత గ్యాస్, తల్లికి వందనం పథకాల అమలుపై ప్రజలకు వివరించారు.



అలాగే, కూటమి ప్రభుత్వం ఆగస్టు 15 నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించనున్నట్లు చెప్పారు.

పెన్ పవర్
నెల్లూరు | తిరుపతి | చిత్తూరు

## పడమటి రొంపి దొడ్లలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం



**సీతారాంపురం పెన్ పవర్ జూలై 8**

సీతారామపురం మండలంలోని బసినేనిపల్లి పంచాయతీ పరమటిరొంపిదొడ్ల గ్రామంలో మన ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమంను మన ఎమ్మెల్యే శ్రీ కాకర్లా సురేష్ గారి పిలుపు మేరకు మన మండల నాయకులు చింతల శ్రీనివాసులు కప్ప ప్రభాకర్ రాజు ఆధ్వర్యంలో సుపరిపాలనతో తొలి అడుగు కార్యక్రమమును గ్రామ నాయకుల సమక్షంలో మంగళవారం నాడు పడమటిరొంపిదొడ్ల గ్రామంలోని ప్రతి గడపకు వెళ్లి సుపరిపాలనతో తొలి అడుగు కార్యక్రమం గురించి ప్రజలకు వివరిస్తూ, సంవత్సర కాలంలో ప్రభుత్వం చేసిన పథకాల గురించి వాళ్లకి తెలియజేసి వారి సమస్యలను తెలుసుకొని కరపత్రాలను అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల టిడిపి యువ నాయకులు పసుపులేటి వికాస్ బాబు, బండి రవికుమార్,బూత్ ఇంచార్జ అప్పని బాల వెంకటసుబ్బయ్య ,ఐటీడీపీ నాయకులు అప్పని శ్రీనివాసులు, యువ నాయకులు రవి, వాసు కరుణాకర్, భరత్ మరియు యూజర్ల సుధాకర్ రెడ్డి టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## మాజీ సిఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డికి నివాళులు



**గూడూరు,పెన్ పవర్,జూలై 8**

ప్రజల మన్ననలు పొందిన ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా మంగళవారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా స్థానిక కాంగ్రెస్ నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గూడూరు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గౌస్ బాషా మాట్లాడుతూ, వైఎస్సార్ అందరికీ అందుబాటులో ఉండే నాయకుడిగా ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. ఆయన ప్రవేశపెట్టిన పథకాలు, ముఖ్యంగా ఆరోగ్యశ్రీ, జలయజ్ఞం, ఉజ్వల పథకాలు లక్షలాది మంది ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొచ్చాయని తెలిపారు. అనంతరం నాయకులు వైఎస్సార్ సేవలను స్మరించుకుంటూ, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేలా కృషి చేయాలని ప్రతిజ్ఞ తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో గూడూరు పట్టణ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ ఇబ్రహీం, తిరుపతి జిల్లా కాంగ్రెస్ ఓబీసీ ఉపాధ్యక్షుడు పర్వతాల శ్రీనివాసులు గౌడ్, తిరుపతి జిల్లా కాంగ్రెస్ మైనారిటీ అధ్యక్షుడు నాయకులు ఫయాజ్, మైనారిటీ నేత ఖలీల్,ఆబిద్, అడ్వకేట్ రషీద్,పలువురు పార్టీ శ్రేణులు, అభిమానులు,పాల్గొన్నారు.

# ఘనంగా పెద్దాయన 76 వ జయంతి వేడుకలు

## ప్రజల గుండెల్లో స్థిర స్థాయిగా నిలిచే వ్యక్తి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి....

## మాజీ మండల ఉపాధ్యక్షులు రామిశెట్టి తిరుపతయ్య







**సీతారామపురం పెన్ పవర్వజూలై 8**

దివంగత ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలు సీతారామపురం మండల కేంద్రంలో మాజీ వైస్ ఎంపీపీ రామిశెట్టి తిరుపతయ్య ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ముందుగా బస్టాండ్ సెంటర్ వద్ద ఉన్న వైయస్సార్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలతో నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లను పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత వైయస్ రాజశేఖర్ రెడ్డి కి దక్కుతుందని, ఆరోగ్యశ్రీ, 108 అంబులెన్స్ ల ద్వారా లక్షలాదిమంది పేదలకు ఆయుష్షును పోసాడని కొనియాడారు. తెలుగు తెలుగు రాష్ట్రాలు ఉన్నంతవరకు వైయస్ రాజశేఖర్ రెడ్డి పేరు చిరస్థాయిగా పేద ప్రజల గుండెల్లో నిలిచి ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు ఆరెళ్ళ కాశి యాదవ్, ఆకుల శ్రీను,ముత్యాల సుబ్బారావు, పిడుగు నవీన్, దంతిక జైపాల్, వైసిపి యూత్ నాయకులు ఏనుగుల రూపేష్, సరస్వతి నారాయణ రాజు, శ్రీహరి రాజు, లక్ష్మణ్ రావు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# రెడ్ బుక్ రాజ్యాంగాన్ని పక్కన పెట్టాలి,అంబేద్కర్ రాజ్యాంగాన్ని అమలు చేయాలి-మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య





**నాయుడుపేట, పెన్ పవర్, జూలై 8**

కూటమి ప్రభుత్వం రెడ్ బుక్ రాజ్యాంగాన్ని పక్కనపెట్టి, అంబేద్కర్ రాజ్యాంగాన్ని అమలు చేయాలని మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు.మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా నాయుడుపేట పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య క్యాంపు కార్యాలయంలో వైయస్సార్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలు వేసే నివాళు లు అర్పించి,బారీ కట్ చేసి పంచిపెట్టారు. అనంతరం పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద గల వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య మాట్లాడారు. అనేక అభివృద్ధి,సంక్షేమ పథకాలు అమలు చేసిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక,వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి,మాజీ ఏఎంసీ చైర్మన్ తంబిరెడ్డి జనార్దన్ రెడ్డి, వైసీపీ జిల్లా కార్యదర్శి కామిరెడ్డి రాజారెడ్డి,వైసీపీ నాయుడుపేట పట్టణ అధ్యక్షులు కలికి మాధవరెడ్డి,వైసీపీ నాయుడుపేట మండల అధ్యక్షులు ఒట్టూరు కిషోర్ యాదవ్,మున్సిపల్ వైస్ చైర్మన్ జలదంకి వెంకటకృష్ణారెడ్డి,వైసీపీ నియోజకవర్గ మహిళా విభాగం అధ్యక్షురాలు ఈదా రత్న శ్రీ, మున్సిపల్ కౌన్సిలర్లు పాపారెడ్డి చంద్రారెడ్డి,షేక్ షబ్బీర్,దారా రవి,పాలేటి నాగార్జున,రాయపు సరిత,కావేరిపాకం అశోక్ కుమార్,మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు చదలవాడ కుమార్,కె భావన్,వైసీపీ నాయకులు బైనా మల్లికార్జున్ రెడ్డి,పేట చంద్రారెడ్డి,మెస్ భాస్కర్ రెడ్డి,షేక్ రెహమతుల్లా, పేర్నాటి రాహుల్,సాదు మోహన్,షేక్ జిలాని,తిమ్మాజి కండ్రిగ సర్పంచ్ నల్లూరు ప్రకాష్,పుదూరు సర్పంచ్ పిల్లాసి మని,తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి 4 లక్షల ఆర్థిక సహాయం

## చెక్కును అందజేసిన గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ పాశిం



**గూడూరు,పెన్ పవర్,జూలై 8**

వాకాడు మండలం బాలిరెడ్డి పాలెంకు చెందిన రెడ్డి మునేయ్య ఇటీవల పిడుగుపాటు కారణంగా దుర్మరణం చెందారు. ఈ సంఘటనపై స్పందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మానవతా దృక్పథంతో మృతుని కుటుంబాన్ని ఆదుకునేందుకు రూ.4 లక్షల ఆర్థిక సహాయాన్ని మంజూరు చేశారు. ఈ మేరకు మంజూరైన చెక్కును గూడూరు శాసనసభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ తన నివాసంలో మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల జీవితాలను కాపాడడం ప్రభుత్వ ప్రధాన కర్తవ్యం అన్నారు. ఈ ఆర్థిక సహాయం వారి కుటుంబానికి కొంతమేర మద్దతుగా నిలవాలని ఆశిస్తున్నానని తెలిపారు.

# జీవితం మనదే జీవము మనదే

## దశ సూత్రాలను పాటిద్దాం

## బాలచందర్ స్వామీజీ





**పలమనేరు పెన్ పవర్ జూలై8:**

జీవితం మనదే జీవము మనదే .. సురక్షితంగా ఉండాలంటే దశ సూత్రాలను పాటిద్దాం సుశిక్షితులై జీవిద్దాం అంటూ బాలికలకు, విద్యార్థినిలకు అభయ భవిత ఫౌండేషన్ వ్యవస్థాపకులు బాలచందర్ స్వామీజీ పిలుపునిచ్చారు.మంగళవారం ఆయన పలమనేరులోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం బాలికల వసతి గృహంలో సుమారు 500 మంది బాలికలకు వారి భద్రతపై అవగాహన కల్పించారు. బాలికలు భద్రంగా ఉండాలంటే దశ సూత్రాలను పాటించాలని కోరారు.దశ సూత్రాలతో కూడిన అభయ భవిత పోస్టర్లను ఆవిష్కరించారు.బాలికలకు దశ సూత్రాల పాకెట్ క్యాలెండర్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు ప్రశాంతి,కార్యకర్తలు రమణ,ఈశ్వరయ్య, డా.శ్రీనివాసులు,నారాయణ,రెడ్డెమ్మ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య పాఠశాలలో 'గ్రీన్ ఇండియా మిషన్' కార్యక్రమం వేడుకలు - పచ్చదనం... పరిశుభ్రత







**శ్రీకాళహస్తి పెన్ పవర్, జులై 8**

మానవ కోటికి జీవనాధారమైన పంచ భూతాలను కాపాడ వలసిన అవసరం ఎంతైనా ఉంది. ఇందులో భాగంగా పాఠశాల ప్రిన్సిపల్ ఎ.రూపాదేవి ,మాట్లాడుతూ మానవ జీవితానికి నిత్యవసరాలైనటువంటి స్వచ్ఛమైన గాలి, ఆహారం అందించే చెట్లను కాపాడుకోవడం మన బాధ్యత అని, అందులో భాగంగా ఈ గ్రీన్ ఇండియా మిషన్ ను 15 సంవత్సరాలుగా నిర్వహిస్తున్నామని తెలిపి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎం ఈ ఓ భువనేశ్వరి , ధన్యవాదాలు తెలిపారు . ఎ.జి.యం సురేష్ మాట్లాడుతూ మన అవసరాల కోసం చెట్లను నరికివేస్తే ఆ స్థానంలో నాలుగు మొక్కలను నాటాలని మరియు భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించడం విద్యార్థుల బాధ్యత అని తెలిపారు. ప్రస్తుతం పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా శ్రీ కాళహస్తి స్థానిక శ్రీరామ్ నగర్ కాలనీలోని శ్రీ చైతన్య విద్యార్థులు ర్యాలీ నిర్వహించి విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు మానవహారాన్ని చేశారు. ఈ కార్యక్రమం లో కోఆర్డినేటర్ లు బాలాజీ మరియు లావణ్య, డీన్ త్రివేణి, ఇంచార్జ్ లు కల్పన, శ్రీహరి, ఎ.ఓ. సురేష్ మరియు పి.ఈ.టి మేఘన పాల్గొన్నారు.

# ప్రసన్న వ్యాఖ్యలను సమాజం క్షమించదు

**ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిపై ప్రసన్న వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నా.**

**తిట్టడం..కాళ్లు పట్టుకోవడం ప్రసన్నకు మొదటి నుంచి అలవాటే.**

**నల్లపరెడ్డి కుటుంబం పేరును భ్రష్టు పట్టిస్తున్నాడు -మీడియాతో సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి.**

**పొదలకూరు, (పెన్ పవర్) జులై 8**

పొదలకూరు మండల కేంద్రంలో సోమిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ.....ప్రజాప్రతినిధిగా ప్రజల్లోకి వచ్చాక ఈ విధంగా వ్యవహరించడం శోచనీయం. ఎప్పుడూ స్వార్థపూరిత ఆలోచనలే..వాడుకోవడం - వదిలేయడం, పొగడటం - తిట్టడం, మళ్లీ అవసరమైతే కాళ్లు పట్టుకోవడం...ప్రసన్న జీవితమంతా ఇంతే. నల్లపరెడ్డి కుటుంబం పేరును భ్రష్టు పట్టించాడు. కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి వైసీపీలో ఉన్నప్పుడు పొగడ్తలతో ముంచెత్తాడు. హోమాలు చేయించాడు..దానకర్ణులని కీర్తించాడు..ఆదర్శ దంపతులని పొగడ్తల వర్షం కురిపించాడు. ఒక మహిళా ఎమ్మెల్యేని నోటికొచ్చినట్టు మాట్లాడటం చాలా దుర్మార్గం..ప్రసన్నకుమార్ రెడ్డి ఒళ్లు కొవ్వెక్కి మాట్లాడినట్టుగా ఉంది. భార్యాభర్తల మధ్య విభేధాలు సృష్టించేలా మాట్లాడుతాడు..కనీస మర్యాద కోల్పోయాడు. ప్రసన్నకుమార్ రెడ్డి వ్యాఖ్యలను సమాజం ఒప్పుకోదు. మొదటి నుంచి ప్రసన్నకుమార్ రెడ్డి తీరు అంతే. ప్రసన్న చరిత్ర చూస్తే 1996లో లక్ష్మీపార్వతితో ఉండి చంద్రబాబు నాయుడిని ఇంటి కెళ్లి కొడతానని మాట్లాడాడు. అప్పట్లో జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో లక్ష్మీపార్వతి పార్టీకి సున్నా సీట్లు రాగానే ప్లేటు పిరాయించాడు. ఎన్నికలు



అయిపోగానే నేను ఒక రోజు చంద్రబాబు నాయుడి ఇంటికి వెళ్లాను..అక్కడ జయప్రదతో కలిసి ప్రసన్న ఉండటం చూసి ఆశ్చర్యపోయాను. అక్కడున్న పీఏని ఆరా తీయగా తప్పుచేసేశాను క్షమించమంటూ చంద్రబాబు నాయుడు కాళ్లపై పడ్డాడని చెప్పారు. షర్మిల పాదయాత్ర చేసిన సమయంలో బుచ్చిరెడ్డిపాళెం మీటింగులో చంద్రబాబు నాయుడిని చెట్టుకు కట్టేసి కొట్టాలని మాట్లాడాడు. నేదురుమల్లి జనార్దన్ రెడ్డిని మొదట దుర్మార్గంగా మాట్లాడాడు..తర్వాత ఆయన కాళ్లు పట్టుకుని ఆశీర్వదించమని కోరాడు. ఆనమోళ్లను నోటికొచ్చినట్టు తిట్టాడు..ఆ తర్వాత వాళ్ల ఇంటికెళ్లి కాళ్లపై పడ్డాడు. పోలంరెడ్డి దినేష్ రెడ్డిని ఆయన అనుచరులు చంపేస్తామంటే వారిని సమర్ధించాడు. దినేష్ రెడ్డి వ్యక్తిత్వాన్ని కించపరిచేలా ఘోరమైన వ్యాఖ్యలు చేశాడు. కాకాణి గోవర్ధన్ రెడ్డి నా తల్లిదండ్రుల గురించి నీచమైన వ్యాఖ్యలు చేసినప్పుడు ప్రసన్న నోరు తెరవలేదు. నా తల్లి ఆయనకు మేనత్త..ఆమెను కించపరిచేలా మాట్లాడినా కూడా మౌనంగా కాకాణిని సమర్ధించాడు. చేసిన పాపాలకు కాకాణి జైలులో ఉండగా పెద్దిరెడ్డి నుంచి సజ్జల వరకూ వైసీపీ నాయకులు అందరూ వచ్చి వెళుతున్నారు..ఒక్కరు కూడా నా పేరు ఎత్తలేదు. ఒక్క ప్రసన్న కుమార్ రెడ్డి మాత్రమే కుటుంబసమేతంగా కాకాణి ఇంటికెళ్లి గంటల తరబడి కూర్చుని బయటకు వచ్చి నన్ను తిడతాడు. వైసీపీ అధికారంలో ఉన్న ఐదేళ్లూ కాకాణి ముఖం ప్రసన్న, ప్రసన్న ముఖం కాకాణి చూసుకోలేదు. కాకాణి ఇంట్లో నుంచి బయటకు రాగానే నన్ను, నా కుమారుడిని జైల్లో వేయిస్తానని బలుపు మాటలు మాట్లాడాడు. చంద్రమోహన్ రెడ్డి దగ్గర నుంచి చంద్రబాబు నాయుడు వరకు అందరినీ నోటికొచ్చినట్టు మాట్లాడినా మేం ఓర్చుకున్నాం. నిన్న మహిళా ఎమ్మెల్యేపై చేసిన వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరం. శ్రీనివాసులు రెడ్డి కుమారుడిగా ఉండి ఇలాంటి నీచపు మాటలు మాట్లాడటామా..నోరు అదుపులో పెట్టుకోవడం చేతకాదా, రాజకీయాల్లో ఇలాంటి కారెక్టర్ ను ఎప్పుడూ చూడలేదు. ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకుని, నోరు కొంచెం అదుపులో పెట్టుకోమని ప్రసన్నకు హితవు పలుకుతున్నా.

## 6వ రోజు సూపరిపాలనలో తొలిఅడుగు

**పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్**









**గూడూరు,పెన్ పవర్,జూలై 8**

గూడూరు మండలంలోని రామలింగపురం గ్రామంలో సూపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం 6వ రోజు సందర్భంగా డోర్ టూ డోర్ ప్రచారం నిర్వహించబడింది. ఇందులో ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్ పాల్గొని, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంజిఎన్ఆర్ ఈజిఎస్ నిధులతో రూ.6 లక్షలతో నిర్మించిన సిసి రోడ్‌ను, రూ.9 లక్షలతో నిర్మించిన స్కూల్ ప్రహరీ గోడను ప్రారంభించారు. గతంలో పంచాయతీలో జరిగిన అభివృద్ధి చంద్రబాబు హయాంలో మాత్రమే జరిగిందని, ఎన్టీఆర్ భరోసా, ఉచిత గ్యాస్, తల్లికి వందనం పథకాల అమలుపై ప్రజలకు వివరించారు. అలాగే, కూటమి ప్రభుత్వం ఆగస్టు 15 నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించనున్నట్లు చెప్పారు.

## ఆర్ సి డి ఎస్ జిల్లా మహిళా అధ్యక్షురాలుగా దువ్వూరు హారతి రెడ్డి

**నాయుడుపేట, పెన్ పవర్, జూలై 8**

రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ (ఆర్‌సిడిఎస్ ) తిరుపతి జిల్లా మహిళా అధ్యక్షురాలుగా దువ్వూరు హారతి రెడ్డి నియమితులయ్యారు.మంగళవారం నాయుడుపేట పట్టణంలోని వైసీపీ జిల్లా కార్యదర్శి కామిరెడ్డి రాజారెడ్డి నివాసంలో పలువురు వైసిపి నాయకులు ఆమె ను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వైసీపీ జిల్లా కార్యదర్శి కామిరెడ్డి రాజారెడ్డి, ఆర్ సి డి ఎస్ రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షులు జలదంకి మదన్ మోహన్ రెడ్డి, నాయుడుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ జలదంకి వెంకట కృష్ణారెడ్డి, నియోజకవర్గ వైసిపి సోషల్ మీడియా ఇన్చార్జి నాగిరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి లు దువ్వూరు హారతి రెడ్డికి శాలువాలు కప్పి, పూలమాలలు వేసి,సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం దువ్వూరు హారతి రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఆర్ సి డి ఎస్ జిల్లా మహిళా అధ్యక్షురాలుగా తనను నియమించిన ఆర్ సి డి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఎర్రపురెడ్డి సురేందర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే తాను ఆర్సిడిఎస్ జిల్లా మహిళా అధ్యక్షురాలుగా నియమించబడేందుకు సహకరించిన వైసీపీ జిల్లా



కార్యదర్శి కామిరెడ్డి రాజారెడ్డి, ఆర్ సి డి ఎస్ రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షులు జలదంకి మదన్ మోహన్ రెడ్డి,మున్సిపల్ వైస్ చైర్మన్ జలదంకి వెంకట కృష్ణారెడ్డి, నియోజకవర్గ సోషల్ మీడియా ఇన్చార్జి నాగిరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## 34 వ వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమం







**కావలి పెన్ పవర్ జులై 8**

కావలి పట్టణంలో 34వ వార్డు టిడిపి ఇంచార్జ్ మలిశెట్టి విజయలక్ష్మి ఆధ్వర్యంలో సుపరిపాలన తొలి అడుగు అనే కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ పిలుపుమేరకు కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు వార్డు కార్యకర్తలు కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంటింటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు గురించి వివరించారు. అలాగే వార్డులో వారికి ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి లబ్ధిదారునికి అందే విధంగా ఈ సుపరిపాలన తొలి అడుగు అనే కార్యక్రమానికి నాంది పలికారని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఈ సంక్షేమ పథకాలు అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షులు సూరిశెట్టి రామకృష్ణ, వార్డు ప్రధాన కార్యదర్శి మరియు యూనిట్ ఇన్చార్జి వెలగపూడి సుందర్ శ్రీనివాస్, యూనిట్ కో కన్వీనర్ పట్నం శివ బూత్ కన్వీనర్ కుంభగిరి రామయ్య 34వ వార్డు బిజెపి ఇన్చార్జ్ సుందర్ శెట్టి సుజయ్, వార్డు నాయకులు కుంభగిరి మాలి, వెంకటేష్,లక్ష్మి, షేక్ సుమయ,మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**శ్రీకాళహస్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో**

## పండుగల వైఎస్సార్ జయంతి సంబరాలు






**శ్రీకాళహస్తి పెన్ పవర్, జులై 8 :**

జిల్లా మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి కరీముల్లా ఆధ్వర్యంలో తొట్టంబేడు మండలం లోని చంద్రబాబునాయుడు కాలనీలో వైయస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి పిల్లలకు బిస్కెట్లు, మిఠాయిలు పంచిపెట్టారు. శ్రీకాళహస్తి మండలం అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, యువత అధ్యక్షులు నవీన్ ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి మండలం వాంపల్లి నందు గల వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రేణిగుంట మండలం అధ్యక్షులు రాహుల్ గారి ఆధ్వర్యంలో రేణిగుంట పట్టణ పరిధిలో గల వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి మిఠాయి పంచుకొని బాణాసంచాలు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. శ్రీకాళహస్తి పట్టణ యువత ఆంటోనీ ఆధ్వర్యంలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి మిఠాయి పంచుకొని వైయస్సార్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలోచందు,శంకర్ ,మహేష్ ,నాగరాజు ,అరవింద్, దేవా, సారధి ,షాన్ మైకేల్, అల్లావుద్దీన్ ,చిరంజీవి, సుబ్రహ్మణ్యం, రవి, వి ఎం రెడ్డి, నగేష్,మనీ తదితరులు పాల్గొన్నారు.

## జూమ్ లేషా షీర్ దర్గాలో భక్తిశ్రద్ధలతో జరిగిన రొట్టెల పండగ వేడుకలు









**శ్రీ కాళహస్తి పెన్ పవర్, జులై 8 :**

శ్రీకాళహస్తి పట్టణంలోని పానగల్ లో జంలేష ఫిర్ దర్గాలో భక్తిశ్రద్ధలతో జరిగిన రొట్టెల పండగ ముందుగా ఇమామ్ హుస్సేన్ పీర్ల జండా కు ప్రత్యేక పూజ చేసి అనంతరం రొట్టెల పండగ ప్రారంభమైంది. ఈ రొట్టెల పండగలో వారి వారి కోరికలు అనగా చదువుల రోట్టి ,ఆరోగ్య రోటి , ఉద్యోగ రోట్టి, పిల్లలేని వారి పిల్లలు కావాల్సింది రొట్టి, మొదలైన వాటి ఒకరికొకరు ఆప్యాయంతో రొట్టెలు పంచుకుంటారు. ఇలా చేయడం వల్ల వారి అనుకున్న కోరికలు తీరుతాయని ఒక నమ్మకం, రొట్టెల పండగ అనంతరం దర్గా ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం జరిగింది.

## ఘనంగా మాజీ ముఖ్యమంత్రివర్యులు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు





**శ్రీకాళహస్తి పెన్ పవర్, జులై 8 :**

ఘనంగా మాజీ ముఖ్యమంత్రివర్యులు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు,శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి ,ఆధ్వర్యంలో జరిగింది, పాల్గొన్న శ్రీకాళహస్తీశ్వర ఆలయ టెస్ట్ బోర్డ్ మాజీ చైర్మన్ అంజూరు శ్రీనివాసులు రాష్ట్ర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సంయుక్త కార్యదర్శి షేక్ సిరాజ్ భాష.

## తెలంగాణా రాష్ట్ర భాజపా అధ్యక్షులు ఎన్ రామచంద్ర రావు ఘన సుస్వాగతం



**శ్రీకాళహస్తి పెన్ పవర్, జులై 8**

భారతీయ జనతా పార్టీ తెలంగాణా రాష్ట్ర నూతన అధ్యక్షులు శ్రీ నరపరాజు రామచంద్ర రావు,బిజెపి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాసులు, రాష్ట్ర కార్యదర్శి, శ్రీకాళహస్తి అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్, టీటీడీ బోర్డు సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి ,కలసి ఘనంగా స్వాగతం పలికారు. రాష్ట్ర అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా శ్రీవారి ఆశీస్సులు కోసం తిరుమల దర్శనానికి వచ్చిన ఆయనకు తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయం నందు కలంకారి దుశ్శాలవులతో సత్కరించి, ఘనంగా స్వాగతం పలికి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన తిరుమల శ్రీవారి దర్శనానికి వెళ్ళడం జరిగినది. దారి మధ్యలో తిరుపతి లో ఉన్న కుభేర హోటల్ నందు జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాసులు ఆధ్వర్యంలో నూతన అధ్యక్షులు శ్రీ ఎన్ రామచంద్ర రావు, బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు శ్రేయోభిలాషులు అందరూ కలిసి సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాసులు, రాష్ట్ర కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్, టీటీడీ బోర్డు సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి, జిల్లా ప్రధానకార్యదర్శి వర ప్రసాద్, పెనుబాల చంద్రశేఖర్, బిజెపి జిల్లా కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కో – కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, డాక్టరు నరేష్, మండల అధ్యక్షులు బాగీర్తి వెంకటేష్, ప్రేమ్ రెడ్డి, నాగరాజు, గోవర్ధన్, గిరిధర్ సాయి, దట్టం బాలు, హరి, నానీ తదితరులు పాల్గొన్నారు.

## మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలు



**పలమనేరు పెన్ పవర్ జులై 08**

గంగవరం మండల కేంద్రంలో మంగళవారం వైయస్ఆర్సీపీ కార్యలయం నందు స్వర్గీయ వైయస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే వెంకటేగౌడ పూలమాలలు వేసి నివాళులు అర్పించి, అనంతరం అన్నదానం నిర్వహించారు.వైయస్ రాజశేఖర్ రెడ్డి మరణించినా ఆయన నిర్వహించిన పాలన మన కళ్లముందే కదలాడుతుందన్నారు.ఆయన తనయుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి సువర్ణ పాలన అందించారన్నారు. తండ్రి వెళ్తూ వెళ్తూ తన కొడుకును మనకు అప్పగించి,తన కొడుకుకి మనల్ని అప్పజెప్పి వెళ్లడం ప్రపంచంలోనే అరుదుగా జరిగే సంఘటన అని అన్నారు.వైయస్ఆర్ మంచితనం, ప్రేమ,దార్శనికత,ప్రతి లక్షణం మరింత మెరుగ్గా,పదునుగా, ప్రేమపూర్వకంగా వైయస్ జగన్ ద్వారా చూస్తున్నామన్నారు. మంచి కొడుకుగానే కాకుండా..మంచి వారసుడిగా వైయస్ జగన్ నిలిచారని,తండ్రి ఆలోచనలు, సిద్ధాంతాలకు, ప్రేమకు, దార్శనికతకు వైయస్ జగన్ వారసుడిగా నిలిచారని ఇలాంటి ఘనమైన నాయకుడి వెనుక అడుగులు వేస్తున్నాం, ఇందుకు ప్రజలందరూ కాలర్ ఎగరేసుకొని వైయస్ఆర్ కుటుంబ సభ్యులమని గర్వంగా చెప్పుకుంటున్నామని ఆయన తెలిపారు. ఇందులో మండల పార్టీ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, నాయకులు చంద్రప్ప, ప్రహ్లాద, గిరిరాజరెడ్డి, రమేష్ రెడ్డి, మంజునాథ్ రెడ్డి,మురళీ, ప్రసాద్ రెడ్డి,బద్రి,రెడ్డప్ప తదితరులు పాల్గొన్నారు.

## నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం

### ఈ.ఈ.వి. చంద్ర శేఖర్ రావ్



**తిరుపతి/పెన్ పవర్/జూలై 08**

తిరుపతిలో నీ మంగళం రూరల్స్ సెక్షన్ నందు మునిసిపల్ కార్పొరేషన్ అండర్ డ్రైనేజీ కి సంబంధించి విద్యుత్ లైన్లు మరమ్మత్తులు కారణంగా విద్యుత్ సరఫరా నిలుపుదల జరుగును అనగా తేదీ 09.07.2025 బుధవారం నాడు;ఉదయం 09.00 గంటల నుండి మధ్యాహ్నం 02.00 గంట వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం కలుగును అని ఆపరేషన్; టౌన్ డివిజన్ ఏపి.ఎస్పీ.డి. సీఎల్ విద్యుత్ ఈ. ఈ . విన్న కోటిచంద్ర శేఖర్ రావ్ మంగళవారం నాడు పత్రిక ద్వారా తెలిపారు. విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు కుర్రపాటి రామచంద్ర నగర్ తదితర పరిసర ప్రాంతాల వినియోగదారులు సహకరించ వాలసినీదిగా కోరడమైనది అని ఆయన తెలిపారు.

# సుపరిపాలలో తొలి అడుగు...

## ఇంటింటికి మన ప్రభుత్వ కార్యక్రమం.







**శ్రీకాళహస్తి పెన్ పవర్ ,జులై 8**

పట్టణంలోని 20, 29వ వార్డులలో సుపరిపాలనలో తొలి అడుగు.. ఇంటింటికి మన ప్రభుత్వం కార్యక్రమం టిడిపి పట్టణ అధ్యక్షుడు విజయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. స్థానిక శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు ఇంటింటికి వెళ్లి కరపత్రం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏడాది కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజలకు తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఉచిత గ్యాస్ సిలిండర్లు, పెన్షన్లు, ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఇలాంటి సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు అందజేస్తున్నారన్నారు. ఈ పథకాలన్నీ ప్రజలకు అందుతున్నాయా లేదా అని ఇంటింటికి వెళ్లి అడిగి తెలుసుకున్నారు.. ఈ సందర్భంగా ప్రజలు కొన్ని సమస్యలను వారి దృష్టికి తీసుకువచ్చారు. వాటన్నిటిని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి తక్షణమే పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. వైసిపి పార్టీలో కొంతమందికే బతకాలంటే ఎన్ని, కూటమి ప్రభుత్వంలో తన మన బేధం లేకుండా ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందుకున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ కంటా రమేష్, గాదిపాకుల గోపీనాథ్, యూనిట్ ఇంచార్జ్ రమేష్ బాబు, ప్రతాప్, టిడిపి నాయకులు మీర్జా, సుజాతమ్మ, గోపి, భాస్కర్ గౌడ్, సురేష్, పోలూరు శ్రీనివాస్ రెడ్డి, చెంచయ్య, తదితరులు పాల్గొన్నారు.

# వైయస్సార్ ఆశయ సాధనకు కృషి చేద్దాం

### పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిలమ్మ అండగా నిలుద్దాం

### కాంగ్రెస్ నేతల పిలుపు -ఘనంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలు



**తిరుపతి/పెన్ పవర్/ జూలై 08**

పీడిత ప్రజలకు అండగా, ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగిన మాజీ ముఖ్యమంత్రి, దివంగత కాంగ్రెస్ పార్టీ నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయ సాధన దిశగా కృషి చేద్దామని, పిసిసి అధ్యక్షురాలు, వైయస్సార్ ముద్దుబిడ్డ వైఎస్ షర్మిలారెడ్డి కి నాయకులు, కార్యకర్తలు అండగా నిలవాలని తిరుపతి నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గౌడపేరు చిట్టిబాబు పిలుపునిచ్చారు. మంగళవారం తిరుపతి ఆర్డిఓ కార్యాలయం ఎదురుగా ఉన్న వైఎస్సార్ విగ్రహాల వద్ద ఆయన 76వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి, వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా నగర అధ్యక్షుడు గౌడపేరు చిట్టిబాబు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి అధ్యక్షుడిగా, రాష్ట్ర ముఖ్యమంత్రిగా అలాగే వివిధ మంత్రి పదవిలో ఆయన కొనసాగారని చెప్పారు. 1975 లో యువజన కాంగ్రెస్ కార్యదర్శిగా ప్రారంభమైన ఆయన రాజకీయ జీవితం ఎంతోమందికి ఆదర్శంగా నిలుస్తుందన్నారు. తాను ఏ పదవిలో ఉన్నా , ఏ బాధ్యతలు స్వీకరించినా తాను పట్టిన కాంగ్రెస్ పార్టీ జెండా కీర్తి ప్రతిష్టలను పెంపొందించేలా పనిచేశారన్నారు. రాష్ట్రంలో పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం పరితపించిన ప్రజా నాయకుడు వైఎస్ఆర్ అని కొనియాడారు. ప్రజల గుండెల్లో చెరగని స్థానం సంపాదించుకున్న నేతగా ఇప్పటికీ వైయస్సార్ నిలిచిపోయారని కొనియాడారు. ఆయన మరణం తీరని లోటు అన్నారు. ఆయన ఆశయాలను పునికి పుచ్చుకున్న పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి ఆంధ్ర రాష్ట్ర ప్రజల సమస్యల పరిష్కారానికి ముందడుగు వేస్తున్నారని చెప్పారు పీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దొడ్డారెడ్డి రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయ సాధన కోసం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కంకణ బద్దులు కావాలన్నారు. రాష్ట్రంలో పిసిసి అధ్యక్షురాలు వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముద్దుబిడ్డ వైఎస్ షర్మిలారెడ్డికి అండగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆమె మార్గదర్శకత్వంలో 2029లో ఏపీలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి, కేంద్రంలో రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే దిశగా ఇప్పటినుంచి పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజా నాయకుడిగా, కాంగ్రెస్ పార్టీ నేతగా ప్రజలకు అత్యంత చేరువైన నాయకుడిగా వైయస్సార్ నిలిచిపోతారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిత్తూరు శివశంకర్, పిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి సుప్రజా మాట్లాడుతూ 1978లో తొలిసారిగా పులివెందల శాసనసభ నియోజకవర్గంలో నుంచి అసెంబ్లీలో అడుగుపెట్టిన ఆయన ఇదే నియోజకవర్గంలో నుంచి ఆరుసార్లు ఏపీ అసెంబ్లీకి ఎన్నికయ్యారని, కడప లోకసభ నియోజకవర్గం నుంచి నాలుగు సార్లు ఎంపీగా గెలిచారన్నారు. పిసిసి అధ్యక్షుడిగా 1983 నుంచి 1985 వరకు, 1998 నుంచి 2000 వరకు కొనసాగేనా వైయస్సార్ పార్టీ పటిష్టతకు గట్టి పునాదులు వేశారన్నారు. అంతే కాకుండా 11వ శాసనసభలో ప్రతిపక్ష నేతగా ఆయన ఎంత బాధ్యతాయుతంగా వ్యవహరించి అందరి మన్ననలు పొందాలని తెలిపారు. ఆంధ్ర రాష్ట్ర ప్రతిపక్ష నేతగా ప్రజా సమస్యలు తెలుసుకోవడానికి మండు వేసవిలో 1467 కిలోమీటర్లు పాదయాత్ర చేసి రికార్డు సృష్టించారన్నారు. ఎన్నికల ప్రచారంలో ప్రజలకు ఇచ్చిన వ్యవసాయానికి ఉచిత విద్యుత్తు, పెండింగ్లో ఉన్న నీటిపారుదల ప్రాజెక్టులను పూర్తి చేయటం, జల యజ్ఞం చేపడతామని ఇచ్చిన హామీలను అమలు చేసిన నేతగా వైయస్సార్ ప్రజల గుండెల్లో నిలిచిపోయారన్నారు. వైయస్సార్ జీవితం ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు ఆదర్శమన్నారు. తన తండ్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాల సాధన కోసం కృషి చేస్తున్న పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి కి ప్రతి ఒక్కరు అండగా నిలవాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఐరాల లోకేష్, కాంగ్రెస్ పార్టీ నగర ఉపాధ్యక్షులు పివి రమేష్, గొడుగు చింత గోపి, ప్రధాన కార్యదర్శి తలారి గోపీచంద్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ తవన్ కళ్యాణ్, కేకేసి నగర అధ్యక్షుడు దాసరి చిరంజీవి, మైనారిటీ విభాగం అధ్యక్షుడు ఖరీముల్లా, ఎన్ ఎస్ వయు ఐ జిల్లా అధ్యక్షుడు శివా బాలాజీ, సీనియర్ నాయకులు వై. శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్ కార్యాచరణకు దళితులంతా ఏకతాటిపైకి రావాలి

### ఎంఈఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు బిక్షాలు మాదిగ



**కావలి పెన్ పవర్– (ఆర్సీ ఇంచార్జ్ ) జులై 8**

దళితుల సమస్యల పరిష్కారానికి, భవిష్యత్ కార్యాచరణ రూపకల్పనకు ఎస్సీ, ఎస్టీ మైనారిటీ వర్గాలన్నీ ఒకే తాటిపైకి రావాలని ఎంఈఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు భిక్షలు మాదిగ పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలోని స్థానిక జర్నలిస్ట్ క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 12వ తేదీన గుంటూరు జిల్లా, తాడేపల్లి వద్ద సి ఎస్ ఆర్ కళ్యాణ మండపం నందు ఎస్సీ, ఎస్టీ గెజిటెడ్ అధికారులతో ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు. మందకృష్ణ మాదిగ చేసిన వర్గీకరణ పోరాటం భవిష్యత్ తరాలకు ఆదర్శప్రాయమని ఆయన కృషి వల్ల ఇతర కులాలకు కూడా ప్రయోజనం కలిగిందని బిక్షాలు మాదిగ కొనియాడారు.దళితుల సమస్యలకు ఉమ్మడి వేదిక ద్వారానే పరిష్కారం లభిస్తుందనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన వివరించారు. వర్గీకరణతో మంచి జరిగిందని భావించే ఎస్సీ ఉద్యోగులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనవచ్చని ఆయన స్పష్టం చేశారు.విడిపోయిన కులాలు, సంఘాలు ఒకే వేదికపైకి రావడానికి ఈ కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని సమాజంలో సామాజిక న్యాయాన్ని కోరుకునే ప్రతి ఉద్యోగి ఈ కార్యక్రమానికి హాజరు కావాలని ఆయన ఆహ్వానించారు. వర్గీకరణకు కీలక భూమిక పోషించిన మందకృష్ణ మాదిగకు సహకరించిన బీజేపీ, టీడీపీ, జనసేన కూటమి ప్రభుత్వం కి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.అలాగే వర్గీకరణకు సహకరించిన ప్రభుత్వాలకు, నాయకులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంఈఎఫ్ నెల్లూరు జిల్లా అధ్యక్షులు కొప్పర్తి కొండయ్య మాదిగ, జాతీయ నాయకులు గోచిపాతల వెంకటేశ్వర్లు మాదిగ, బెజవాడ పాపయ్య మాదిగ, మంద వెంకటేశ్వర్లు మాదిగ, అక్కిలిగుంట యేసు రత్నం, గంటా చంద్రశేఖర్, రావినూతల చిన్న రాములు, వేముల విజయ్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# మహిళలను కించ పరచడం వైకాపా నేతలకు పరిపాటిగా మారింది

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుండ్లపల్లి భరత్ కుమార్.

**కావలి పెన్ పవర్– (ఆర్సీ ఇంచార్జ్ ) జులై 8**

మహిళలను కించపరచడం, వాళ్లను వ్యక్తిగతంగా టార్గెట్ చేయటం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలకు పరిపాటిగా మారిందని ఇటువంటి నాయుకుల పై ప్రజలే తిరుగుబాటు చేసే రోజులు కూడా వచ్చే పరిస్థితి ఉందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుండ్లపల్లి భరత్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన పట్టణంలోని జర్నలిస్ట్ క్లబ్ నందు ఆయన మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ రాష్ట్రంలో అలజడులు సృష్టించి భయానక వాతావరణం కల్పించేందుకే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తాపత్రాయ పడుతుందని దానిలో భాగమే కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పై మాజీ ఎమ్మెల్యే ప్రసన్న కుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు నిదర్శనం అన్నారు. ఏదైనా రాజకీయ అంశాలు ఉంటే వాటి పై మాట్లాడాలే కానీ ఒక మహిళా శాసన సభ్యురాలు పై సభ్య సమాజం తలదించుకొనేలా మాట్లాడటం ప్రసన్న కుమార్ రెడ్డికి తగదన్నారు. ఇలాంటి వ్యాఖ్యలను భారతీయ జనతా పార్టీ ఖండిస్తుందని తెలిపారు. అలానే ప్రసన్న కుమార్ రెడ్డి ఇంటి పైన దాడిని కూడా భారతీయ జనతా పార్టీ ఖండిస్తుందని ఇలాంటి దాడులు ప్రజాస్వామ్యంలో మంచివి కావని తెలిపారు. గతంలో కూడా అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి భువనేశ్వరిని అలానే ఎంతో మంది




మహిళా నేతలను కించపరిచింది కూడా వైసీపీ నేతలే అన్నారు. అలానే మా వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ పైన మా పార్టీ మాజీ అధ్యక్షురాలు పురందేశ్వరీ పైన కూడా విజయసాయిరెడ్డి హేయమైన మాటలు మాట్లాడలేదా అని ప్రశ్నించారు. ఈ మధ్యకాలంలో కూడా జగన్మోహన్ రెడ్డి ఎక్కడ పర్యటించినా అక్కడ గొడవలు చేయటం శాంతిభద్రతలకు విఘాతం కల్పించటం ఒక పథకం ప్రకారమేచేస్తున్నారని తెలిపారు. గతంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు ఈ రాష్ట్రంలో ఇసుక, గ్రావెల్, మద్యం మాఫియా చేసింది నిజం కాదా అని ప్రశ్నించారు. అలానే ప్రభుత్వ భూములను కూడా కబ్జా చేసిన ఘనత కూడా వారిదే అన్నారు. కావలిలో కూడా 125 ఎకరాల ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి అధికారులను విచారణకు ఆదేశిస్తే వాటిని సర్వే కూడా చేసి వాస్తవాలను బయట పెట్టారని తెలిపారు. ఇప్పటికైనా కూటమి నాయకులు కూడా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతల పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని వీరు సృష్టించే దౌర్జన్యాలు, బెదిరింపులను తిప్పికొట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు మందా కిరణ్, ఎస్సీ మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పరుసు వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు వాయిగండ్ల వెంకట సుదీర్, ప్రధాన కార్యదర్శి కూరాకుల సవీంద్ర, నాయకులు మురళి కృష్ణ,మణిదీప్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా ఈగల్ టీం, పోలీసు సిబ్బంది సంయుక్తంగా స్కూల్, కాలేజీల వద్ద ఉన్న అంగళ్లలో విస్తృతంగా తనిఖీలు





**తిరుపతి/పెన్ పవర్/జూలై 08**

తిరుపతి జిల్లాలో డిజిపి హరీష్ కుమార్ గుప్తా ఆదేశాలతో జిల్లా ఎస్ పి వి. హర్షవర్ధన్ రాజు పర్యవేక్షణలో జిల్లా వ్యాప్తంగా ఈగల్ టీం, పోలీసు సిబ్బంది సంయుక్తంగా స్కూల్, కాలేజీల వద్ద ఉన్న అంగళ్లలో విస్తృతంగా పోలీస్ అధికారులు సిబ్బంది తనిఖీలు చేశారు. ఇందులో భాగంగా జిల్లాలోని తిరుపతి, రేణిగుంట, పుత్తూరు, శ్రీకాళహస్తి, శ్రీసిటీ, వెంకటగిరి, నాయుడు పేట, గూడూరు, తిరుమల సబ్ డివిజన్ లలో స్కూల్, కాలేజీల వద్ద ఉన్న అంగళ్ళలో పూర్తి స్థాయిలో తనిఖీలు నిర్వహించారు. అయితే జిల్లా వ్యాప్తంగా కొన్ని అంగళ్ళు వద్ద నిబంధనలకు విరుద్ధంగా గుట్కాలు, సిగరెట్లు విక్రయించే వారిని పోలీస్ అధికారులు గుర్తించారు. నిబంధనలకు విరుద్ధంగా అంగళ్ళు వద్ద విక్రయించిన వారికి రెండు వందల రూపాయలు జరిమానా విధించారు. జిల్లా వ్యాప్తంగా 59 కేసులు నమోదు చేశారు. విద్యార్థి దశలో విద్యార్థి, విద్యార్థులకు ఎలాంటి చేడు వ్యసనాలకు బానిసలుగా కాకుండా వారిని రక్షించుకోవడం ప్రతి ఒక్కరు బాధ్యతని పోలీస్ అధికారులు తెలిపారు. స్కూల్, కాలేజీల వద్ద అంగళ్ళలో కేవలం తినుబండారాలు మాత్రమే అమ్మాలన్నారు. విద్యార్థుల భవిష్యత్ దృష్టిలో పెట్టుకుని అంగళ్ళు నిర్వహకులు వ్యాపారం చేయాలన్నారు. పోలీసు నిబంధనలకు విరుద్ధంగా గుట్కాలు, సిగరెట్లు విక్రయించిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని నిర్వహికులను పోలీస్ అధికారులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయుడుపేట డి ఎస్ పి చెంచుబాబు, ఈగల్ టీం సిఐ ప్రసాద్, సబ్ డివిజన్ లోని ఎస్ హెచ్ ఓ లు, పోలీస్ సిబ్బంది మరియు ఈగల్ టీమ్ సిబ్బంది పాల్గొన్నారు.

## సీఐ ఆధ్వర్యంలో సూళ్లూరుపేటలో ట్రాఫిక్ పై ఉక్కు పాదం

**" సిఐ మురళీకృష్ణ"**





**సూళ్లూరుపేట, పెన్ పవర్, జూలై 8**

తిరుపతి జిల్లాసూళ్లూరుపేట నియోజకవర్గం సూళ్లూరుపేట జూలై ఎనిమిది ట్రాఫిక్ సమస్య పై అనేక ప్రతి నిత్యం అనేక పిర్యాదులు వస్తున్నాయని ఎన్నిసార్లు చెప్పిన వాహనదారులు గాని షాపుల యజమానులు గాని వినటం లేదని బజారు వీధుల్లో షాపులు పరిధిని దాటి మరీ ముందుకు వస్తున్నారని, దానివల్ల ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడుతుందని, ప్రధాన కూడళ్ళలో సాయంత్రం వేళల్లో రద్దీ మరీ ఎక్కువగా ఉండటం వల్ల ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉందని సిఐ మురళీకృష్ణ తెలియజేశారు. మరి కొన్ని షాపుల్లో సిగరెట్లు, గుట్కా పాన్ లు విచ్చలవిడిగా అమ్ముతున్నారని ఆ షాపులపై అపరాధ రుసుము వేస్తున్నామని, శ్రీ సిటీ సెజ్, మాంబట్టు సెజ్ ల వలన సూళ్లూరుపేట పరిసర ప్రాంతాలలో కార్మికులు ఎక్కువగా ఉండడం బజారు వీధుల్లో సాయంత్రం పూట రద్దీ ఎక్కువగా ఉంటుందని దీనివలన ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతుందని అటు వాహనదారులు, ఇటు షాప్ యజమానులు సహకరించాలని తెలియజేశారు. ఆయన వెంట సూళ్లూరుపేట ఎస్సై బ్రహ్మానాయుడు, శ్రీహరికోట ఎస్సై శ్రీకాంత్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జన్మదిన వేడుకలు

**పెళ్లకూరు, పెన్ పవర్, జూలై 8**

తిరుపతి జిల్లా పెళ్లకూరులో మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఎంపీపీ పొలంరెడ్డి శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పెళ్లకూరు లో ఉన్న రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి గజమాలను వేశారు. కేక్ కట్ చేశారు శేఖర్ రెడ్డి మాట్లాడుతూ మహానుభావుడు రాజశేఖర్ రెడ్డి తీసుకుని వచ్చిన సంక్షేమ పథకాలే పక్క రాష్ట్రాల్లో కూడా అమలవుతున్నాయి అంటే రాజశేఖర్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పేద బడుగు బలహీన వర్గాలకు అభ్యున్నత కోసం ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొని వచ్చిన మహోన్నత వ్యక్తి రాజశేఖర్ రెడ్డి అని, తండ్రి ఆశయ సిద్ధాంతాల కోసం నిత్యం శ్రమించే వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని, 2029 లో జరిగే శాసనసభ ఎన్నికల్లో వైయస్ జగన్మోహన్ రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిచి తీరుతారని, ప్రజలు కూటమి ప్రభుత్వంపై తీవ్ర అసహనంతో ఉన్నారని తెలిపారు. పై కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఒబ్బు వెంకటరత్నం , జడ్పిటిసి ప్రిస్కిల్లా, వైఎస్ఆర్సిపి మండల బీసీ సంఘం అధ్యక్షులు యల్లు మోహన్, సుధారాణి, దయకృష్ణ,సాగి జితేంద్ర , వైఎస్ఆర్సిపి శ్రేణులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# నేడు భారత్ బంద్

### జయప్రదం చేయాలని పిలుపునిచ్చిన సి.ఐ.టి.యు. నాయకత్వం.

**కావలి పెన్ పవర్ -( ఆర్సీ ఇంచార్జ్) జులై 8**

దేశవ్యాప్తంగా ఈరోజు జరుగుతున్న సార్వత్రిక సమ్మెలో కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం పట్టణంలోని ఒకటవ నంబర్ మస్టర్ పాయింట్ వద్ద మున్సిపల్ కార్మికులతో గేటు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు సంఘం గౌరవ అధ్యక్షులు పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకమైన విధానాలను తీసుకొస్తుందని ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం సవరించి నాలుగు లేబర్ కోడ్ లు గా తీసుకొచ్చిందని వీటి వలన కార్మికులకు రక్షణ, పని భద్రత ఉండదని కార్మికులకు ఉన్నటువంటి హక్కులు కోల్పోయే ప్రమాదం ఉందని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుకరిస్తూ కార్మికులను వీధుల పాలు చేస్తుందని వీటికి వ్యతిరేకంగా ఈరోజు దేశవ్యాప్తంగా సమ్మె జరుగుతుందని అన్నారు. కనీస వేతనం 26,000 ఇవ్వాలని, స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, కాంటాక్ట్ టు అవుట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, పని గంటల పెంపు విధానాన్ని మానుకోవాలని, ఉపాధి పనులు 200 రోజులకు పెంచాలని, వేతనం 600 రూపాయలు ఇవ్వాలని, రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, కార్మిక వ్యతిరేక విధానాలను కేంద్ర



ప్రభుత్వం విడనాడాలని ఇంకా కార్మికుల అనేక సమస్యల పరిష్కారం కొరకు దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మె జరుగుతుందని ఈ సమ్మెలో అన్ని రంగాల కార్మికులు, వ్యవసాయ కూలీలు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు బి. మహేష్, ఎం. పుల్లయ్య, ఎం. భాస్కర్ మహిళా నాయకులు జ్యోతి, సునీత, శైలమ్మ తో పాటు కార్మికులు పాల్గొన్నారు.

## ప్రసన్న కుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన ఎమ్మెల్యే



**కావలి పెన్ పవర్ -( ఆర్సీ ఇంచార్జ్ ) జులై 8**

కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పై ప్రసన్న కుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసీపీ నేతలు విష సంస్కృతిని నెల్లూరుకు పరిచయం చేస్తున్నారు అని నల్లపురెడ్డి కుటుంబానికి ప్రసన్నకుమార్ రెడ్డి కళంకం తెచ్చాడు అన్నారు. అసభ్య పదజాలాలతో వ్యాఖ్యలు చేయడం దారుణం అన్నారు. ప్రజా ప్రతినిధులుగా ఇలాంటి భాష ఎవరన్నా వాడుతారా అని వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డి లక్షణాలను నియోజకవర్గాల్లో నేతలు అలవర్చుకున్నారు అని తెలిపారు. దేవతలా పూజించాల్సిన ఆడవాళ్లపై అనుచిత వ్యాఖ్యలు చేయడం నీచాతి నీచం అన్నారు. తల్లిని, చెల్లిని జగన్ గాలికి వదిలేశారు అని సమాజానికి మంచి చేస్తూ, సేవా కార్యక్రమాలతో ముందుకు వెళ్తున్న వేమిరెడ్డి కుటుంబం పై ఇలాంటి మాటలు మాట్లాడడం నీచం అన్నారు. వైసిపి నేతలను ప్రజలు ఛీదరించుకుంటున్నారు అని టిడిపి శ్రేణులు అనుకుంటే ఏమవుతుందో ఊహించుకోండి అన్నారు. రాజకీయాల్లో విమర్శలు ప్రతి విమర్శలు సహజం, వ్యక్తిగత విషయాల్లోకి వెళ్లి అసభ్య పదజాలాలు వాడడం వైసిపి నేతలకే చెల్లుతుంది అన్నారు. గతంలో మా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గురించి మాట్లాడారు, ఇప్పుడు శాంతిభద్రతల కు విఘాధం కలిగించాలని చూస్తున్నారు. ప్రసన్నకుమార్ రెడ్డి ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడాలి అని కూటమి శ్రేణులు అంతా వేమిరెడ్డి దంపతుల వెనకే ఉంటారు అన్నారు.

## కూటమి ప్రభుత్వ పాలనలో అందరికీ ప్రభుత్వ ఫలాలు

### ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ




**పెళ్లకూరు, పెన్ పవర్, జులై 8**

కూటమి తెలుగుదేశం ప్రభుత్వ పాలనలో అందరికీ ప్రభుత్వ ఫలాలు అందజేసి అభివృద్ధి చేయడం జరుగుతుందని సూళ్లూరుపేట శాసన సభ్యురాలు డాక్టర్ నెలవల విజయశ్రీ సూచించారు. మంగళవారం పెళ్లకూరు మండల పరిధిలోని కానూరు, తాల్వాయిపాడు, చావాలి, శిరసనంబేడు గ్రామపంచాయతీలు తెలుగుదేశం ప్రభుత్వం చేపట్టిన సుపరిపాలనలో తొలిగడుగు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామ పంచాయతీల్లో ఎమ్మెల్యే విజయశ్రీ ని హారతులు, వాయిద్యాలతో ఆహ్వానించి పూల మాల శాలువాలతో ఘనంగా స్వాగతం పలికారు. శిరసనం బేడు గ్రామంలో వేలూరు మురళి రెడ్డి, కళ్యాణ్ రెడ్డి, చైతన్య కృష్ణారెడ్డి, మల్లు ప్రసాద్ లు సుపరిపాలన కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే విజయశ్రీ ని తిరుపతి జాతీయ రహదారి నుండి గ్రామం వరకు ఘనంగా స్వాగతం పలికారు. ప్రతి ఇంటిని సందర్శించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను కరపత్రాల రూపంలో ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆమె




మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన ప్రతి వాగ్దానం నెరవేర్చడం ఖాయమని తెలిపారు, ప్రజల అభివృద్ధి కోసం అవసరమైన అభివృద్ధి పనులను నెరవేర్చడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సంచి కృష్ణయ్య, టీడీపీ తిరుపతి జిల్లా ఉపాధ్యక్షులు వేలూరు మురళి రెడ్డి, టిడిపి సీనియర్ నాయకుడు పేరం రమేష్ నాయుడు, స్వర్ణముఖి అయకట్టు కట్ట చైర్మన్ దామెర ప్రసాద్ నాయుడు, దేవా రెడ్డి నాగేందర్ రెడ్డి, చైతన్య కృష్ణారెడ్డి, కళ్యాణ్ రెడ్డి, మల్లు ప్రసాద్, యాగాన్ని బెన్ని, పోలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## టీటీడీ ఏఈఓ రాజశేఖర్ బాబు సస్పెండ్



**తిరుపతి/పెన్ పవర్/ జూలై 08**

టీటీడీ లో పనిచేసే అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రాజశేఖర్ బాబు సస్పెండ్ అయ్యారు. తిరుపతిలోని స్వగ్రామం పుత్తూరులో ఆయన ప్రతి ఆదివారం చర్చి ప్రార్థనల్లో పాల్గొంటున్నారని టీటీడీ కి ఫిర్యాదు అందింది. దీనిపై విచారణ జరిపిన టీటీడీ విజిలెన్స్ అధికారులు రాజశేఖర్ ఆలయ ప్రవర్తనా నియమావళిని పాటించలేదని గుర్తించారు. ఇతర ఆధారాలూ పరిశీలించిన ఉన్నతాధికారులు శాఖాపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు సస్పెండ్ చేశారు.

## మహిళల పట్ల వైసీపీకి ఎప్పుడూ గౌరవం ఉండదు -బొజ్జల రిషితారెడ్డి




**శ్రీ కాళహస్తి - పెన్ పవర్, జూలై 8**

వైసీపీ మాజీ ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి కోవూరు ఎమ్మెల్యే వెమిరెడ్డి ప్రసాంతి రెడ్డి పై సభ్య సమాజం తలదించుకోనేలా చేసిన అవమానకర వ్యాఖ్యలను బొజ్జల రిషితారెడ్డి తీవ్రంగా ఖండించారు. మంగళవారం నాడు అమె పాత్రికేయులకు ఓ ప్రకటన విడుదల చేసి మాట్లాడుతూ వైసీపీ పార్టీకి, అ పార్టీ లోని నేతలకు మహిళలపై ఎటువంటి గౌరవం లేదని రాష్ట్రంలో ఇప్పటికీ వైసీపీ నేతలు మహిళలపై వ్యక్తిగత ప్రతిష్ఠ దిగజారే మాటలతో దాడులు చేస్తున్నారని ప్రజలు దీనిని విశ్వసించరని తెలిపారు. వైఎస్ జగన్ తన తల్లి, సోదరి పట్ల గౌరవం చూపలేకపోయారో అలాగే ఆయన పార్టీ నాయకులు కుడా మహిళల పై గౌరవ మర్యాదలు చూపించడం లేదని బొజ్జల రిషితా రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఆసెంబ్లీ సమావేశాల్లోనూ వైసీపీ నేతలు నారా భువనేశ్వరి పై తీవ్ర అవమానకర వ్యాఖ్యలు చేసిన సందర్భం అందరికీ గుర్తుందని ఆమె తెలిపారు.వైసీపీ పాలనలో మహిళలు ఎన్నో కష్టాలు ఎదుర్కొన్నారు, గత పాలనలో రాష్ట్రంలో మహిళలపై నేరాలు గణనీయంగా పెరిగాయి, మహిళా సంక్షేమం కోసం ఇచ్చిన హామీలు అమలు కాలేదు. కూటమి ప్రభుత్వం వచ్చాక మహిళలకు అన్ని రంగాలలో ప్రాధాన్యతనిస్తూ మహిళా రక్షణకు, గౌరవానికి చంద్రబాబు నాయుడు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపిన బొజ్జల రిషితా రెడ్డి.

## జనరంజకంగా కూటమి ప్రభుత్వ పాలన

### సంక్షేమ పథకాల అమలులో కొత్త చరిత్ర.

### సర్వేపల్లి ఎమ్మెల్యే... సోమిరెడ్డి చంద్రమోహన్.

**వెంకటాచలం, (పెన్ పవర్) జులై 8**

వెంకటాచలం మండలం కనుపూరులో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి. సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, శృతితో కలిసి కనుపూరులో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరించిన సోమిరెడ్డి.సోమిరెడ్డి మాట్లాడుతూ.... ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ఆనందం వ్యక్తం చేస్తున్న ప్రజానీకం. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే తమ లక్ష్యమన్న సోమిరెడ్డి. అన్నదాత సుఖీభవ పథకానికి అర్హత కలిగిన ప్రతి రైతు నమోదు చేసుకోవాలని సూచన. కనుపూరులో మసీదు నిర్మాణానికి రూ.2 లక్షల చెక్ అందజేసిన సోమిరెడ్డి ఫౌండేషన్. పై కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.